## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల ఆదివారం 5 జనవరి 2025 పేజీలు : 4 వేల : 2.00


## కేబినెట్ భేటీలో 18 అంశాలు అజెండా




జనవరి 4న సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. మొత్తం 18 అంశాలతో కేబినెట్ అజెండా ఉన్నట్టు సమాచారం.రైతు భరోసాకు సంబంధించిన విధివిధానాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని సబ్ కమిటీ చేసిన సిఫార్సులపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. కులగణన సర్వేకు సంబంధించిన నివేదికను కేబినెట్ లో చర్చించే అవకాశం ఉంది. ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నందున... కులగణన సర్వే వివరాలపై కేబినెట్ మీటింగ్ లో చర్చించే అవకాశం ఉందని తెలిసింది. అలాగే భూమి లేని పేద రైతు కూలీలకు ఏటా 2 విడతల్లో ఇచ్చే 12 వేల రూపాయల సాయానికి సంబంధించి కూడా చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. కూలీలకు 12 వేల సాయానికి సంబంధించి విధివిధానాలపై చర్చించనున్నారు. ఫిబ్రవరి లేదా ఉగాది నుంచి ఫ్రీగా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. దీంతో కేబినెట్ లో కొత్త రేషన్ కార్డుల జారీపైనా చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎప్పటి నుంచి మొదలుపెట్టాలనే దానిపైనా డెసిషన్ తీసుకుంటారని తెలిసింది. %బాజ% వర్గీకరణ, ఇరిగేషన్ ప్రాజెక్టులు, మున్సిపాలిటీలకు సంబంధించిన అంశాలపైనా చర్చించనున్నారు.యాదగిరిగుట్ట దేవాలయానికి టీటీడీ తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. కొత్త టూరిజం పాలసీకి కేబినెట్ ఆమోదముద్ర వేసే చాన్స్ ఉంది.

## చైనా మాంజా అమ్మితే ఐదేండ్లు జైలు..

# లక్ష జరిమానా




చైనా మాంజా అమ్మితే ఐదేండ్ల జైలు శిక్షతో పాటు, లక్ష రూపాయల జరిమానా విధిస్తామని టాస్క్ ఫోర్స్ అడిషనల్ డీసీపీ శ్రీనివాసరావు తెలిపారు.ఇటీవల సిటీలో జరిపిన సోదాల్లో 15 లక్షల విలువైన 1,500 చైనీస్ మాంజాలను సీజ్ చేశామని ఆయన తెలిపారు. అలాగే, గురువారం జరిపిన తనిఖీల్లో 12 మందిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. 2024 లో 37 లక్షల విలువ గల చైనీస్ మాంజాలను స్వాధీనం చేసుకున్నామని శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లంగర్ హౌస్ పరిధిలో బైక్ పై వెళ్తున్న ఒక ఆర్మీ జవాను చైనా మాంజా గొంతుకు చుట్టుకొని చనిపోయాడని.. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగొద్దని సిటీలోని పతంగుల షాపుల్లో తనిఖీలు జరుపుతున్నామని డీసీపీ వెల్లడించారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ లో చైనీస్ మాంజాను నిషేధించారని, చైనీస్ మాంజా హ్యూమన్ సేఫ్టీకి ప్రమాదకరమని తెలిపారు. నిషేధించిన చైనా మాంజాను ప్రజలు వినియోగించవద్దని సూచించారు. నిబంధనలు పాటించని విక్రయదారులకు ఎన్విరాన్ మెంటల్ ప్రొటెక్షన్ యాక్ట్, సెక్షన్ 15 ప్రకారం ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు, లక్ష రూపాయలు జరిమానా విధించే అవకాశం ఉంటుందని తెలిపారు. చైనా మాంజా వల్ల పక్షులు, మనుషులు, పర్యావరణానికి ఇబ్బందులు కలుగుతున్నాయని, ప్రమాదాలు జరిగి ప్రాణాలు సైతం పోతున్నాయని చెప్పారు. దేశీయంగా తయారు చేసే మాంజా కూడా మార్కెట్లో అందుబాటులో ఉందని, చైనీస్ మాంజా కు బదులు దేశీయ మాంజాను వినియోగించాలని డీసీపీ సూచించారు. చైనీస్ మాంజాను ఎవరైనా విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. చైనా మాంజా తనిఖీలపై స్పెషల్ డ్రైవ్ నిత్యం జరుగుతూనే ఉంటుందని తెలిపారు.ు- కొంతమంది సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా చైనీస్ మాంజాను తెప్పించుకుంటున్నారని.. ఢిల్లీ, బాంబే, గుజరాత్ నుంచి హైదరాబాద్ కు మాంజాలు వస్తున్నట్టు తమకు సమాచారం ఉందని డీసీపీ తెలిపారు.

## చైనా వైరస్ పై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన



చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ (హెచ్ఎంపీవీ) సహా పలు శ్వాసకోశ వ్యాధులు విజృంభిస్తున్నాయన్న వార్తలు మరోసారి ప్రపంచ దేశాలను హడలెత్తిస్తున్నాయి.చైనా మనకు పొరుగునే ఉన్నందున మన దేశంలోనూ ఈ కొత్త వైరస్ వ్యాప్తిపై ఆందోళన పెరిగిపోతున్నది. ఈనేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ కొత్త వైరస్ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని తెలంగాణలో ఇప్పటి వరకు హెచ్ఎంపీవీ కేసులు ఏవీ నమోదు కాలేదని శనివారం పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డా.బి. రవీంద్ర నాయక్ వెల్లడించారు. హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ నివేదికలకు సంబంధించి రాష్ట్ర ఆరోగ్య శాఖ కేంద్ర ఆరోగ్య శాఖతో పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోందని చెప్పారు. 2023 సంవత్సరంతో పోలిస్తే 2024 డిసెంబర్ లో శ్వాసకోస ఇన్ ఫెక్షన్ ల సంఖ్యలో గణనీయమైన పెరుగుదల ఏమీ లేదని ఆరోగ్యశాఖ నిర్ధారించింది. ఈ మేరకు మెటాప్న్యూమోవైరస్ వ్యాప్తి లేకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. చేయవల్సినవి: మీరు దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు మీ నోటిని ముక్కును రుమాలు లేదా టిష్యూ పేపర్‌తో కవర్ చేసుకోవాలి.సబ్బు లేదా శానిటైజర్ తో మీ చేతులను తరచుగా కడగాలి, రద్దీగా ఉండే ప్రదేశాలను వెళ్లరాదు,ఫ్లూతో బాధపడుతున్న వ్యక్తులకు దూరం పాటించాలి,మీకు జ్వరం, దగ్గు, తుమ్ములు ఉంటే బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలి,ఎక్కువగా నీళ్లు తాగాలి. పౌష్టికాహారం తీసుకోవాలి, తగినంత నిద్ర, విశ్రాంతి తీసుకోవాలి అని తెలిపింది. చేయకూడనివి: కరచాలనం(షేక్ హ్యాండ్) చేయవద్దు,ఇన్ఫెక్షన్ బారిన పడిన వారు ఉపయోగించిన టిష్యూ పేపర్, కర్చీఫ్ లను ఇతరులు వాడరాదు, కళ్ళు, ముక్కు, నోటిని తరచుగా తాకవద్దు,బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం, వైద్యుని సంప్రదించకుండా సొంతంగా మందులు తీసుకోవద్దు అని తెలిపింది.

## రేషన్ డీలర్ల నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ

**గజ్వేల్ జనవరి 04(మన వార్త ప్రతినిధి జీ మురళి)**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ డివిజన్ రేషన్ డీలర్ తరఫున కొత్త సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి గజ్వేల్ డివిజన్ ఆర్ డీ ఓ చంద్రకళ మేడం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సివిల్ సప్లై సెక్షన్ అధికారి సారిక మేడం మరియు రేషన్ డీలర్ రాష్ట్ర సెక్రెటరీ షబానత, అజీజ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చెక్కల రమేష్ డివిజన్ ఉపాధ్యక్షులు వజీర్ ఖాన్ ములుగు మండల అధ్యక్షులు చంద్రం మండల అధ్యక్షులు బాల్ నర్సయ్య వర్గల్ మండల అధ్యక్షులు నర్సింలు రాయపోల్ మండల అధ్యక్షులు ఆరేపల్లి నర్సింలు గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి చెప్పాల రాజు సంయుక్త కార్యదర్శి కొత్తపల్లి లక్ష్మణ్ గౌడ్ డివిజన్ మహిళ ప్రచార కార్యదర్శి చాడ తిరుమలమ్మ బయ్యారం సీనియర్ డిలార్ నాగమణి బలనర్సయ్య ఇట్టి కార్యక్రమంలో పాల్గొని డివిజన్ రెవెన్యూ అధికారి చంద్రకళ మేడం గారికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## చర్లపల్లికి భారీగా తరలిరావాలి..

**-ప్రజలకు ఈటల రాజేందర్ పిలుపు..**




చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవానికి ప్రజలు పెద్దఎత్తున తరలి రావాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రజలు, బీజేపీ కేడర్‌కు పిలుపునిచ్చారు.రూ.500 కోట్లతో ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను జనవరి 6న ఉదయం 10 గంటలకు ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభిస్తారని పేర్కొన్నారు.ఈ మేరకు ఎంపీ ఈటల శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు.హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తున్నందున ఎయిర్ పోర్టును తలపించేలా కేంద్ర ప్రభుత్వం చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను అధునాతన పద్ధతిలో నిర్మాణం చేసిందని, అందుకే ఈ ప్రాంత ప్రజలు సైతం పెద్దఎత్తున హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలి విజయవంతం చేయాలన్నారు. చర్లపల్లితో పాటు సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లకు కూడా దాదాపు రూ.1,500 కోట్ల వ్యయంతో ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


### తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ఆస్తి హక్కు రద్దు..

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు



తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ నైతిక, చట్టపరమైన బాధ్యతగా పేర్కొంటూ దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. తల్లిదండ్రులను చూసుకోవడం పిల్లల నైతిక బాధ్యత మాత్రమే కాదు, న్యాయపరమైన బాధ్యత కూడా అని సుప్రీంకోర్టు తాజా నిర్ణయంలో పునరుద్ఘాటించింది.తల్లిదండ్రులను కాపాడుకోవడం ఆర్థిక బాధ్యత మాత్రమే కాదు, సామాజిక, నైతిక బాధ్యత అని, దానిని నెరవేర్చడం పిల్లల బాధ్యత అని కోర్టు పేర్కొంది. ఆ బాధ్యతను విస్మరించిన కూతురు, కుమారులకు తల్లిదండ్రుల ఆస్తిని పొందే హక్కు లేదని కోర్టు తేల్చి చెప్పింది. వృద్ధాప్యంలో అమ్మానాన్నల బాగోగులన్నీ చూసుకుంటానని హామీనిచ్చి, వారి నుంచి ఆస్తి పొందిన కుమారుడు ఇచ్చిన మాట తప్పడంతో ఓ కన్న తల్లి కోర్టును ఆశ్రయించింది. ఈ కేసును విచారించిన జస్టిస్ సి.టి.రవికుమార్, జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం.మిగిలిన ఆస్తిని కూడా ఇచ్చేయాలంటూ తమపై కన్న కొడుకే నిర్దాక్షిణ్యంగా దాడి చేస్తున్నాడంటూ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తార్‌పుర్‌కు చెందిన ఓ మహిళ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అతనికి అప్పటికే గిఫ్ట్ డీడ్‌గా కొంత ఆస్తిని ఇచ్చామని చెప్పుకొచ్చారు. ప్రేమ, ఆప్యాయతలు కనుమరుగైన పరిస్థితుల్లో ఆ గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి ఆస్తిపై తమ హక్కును పునరుద్ధరించాలని ఆమె న్యాయస్థానాన్ని వేడుకుంది. దీనిపై విచారణ జరిపిన సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్... గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి ఆ తండ్రి దండ్రుల పేరుమీద ఆస్తి హక్కును పునరుద్ధరించారు. హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం కూడా ఈ తీర్పును సమర్థించింది. అయితే, హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఆ తీర్పును కొట్టివేసి కుమారుడికే ఆస్తి దక్కుతుందంటూ పేర్కొంది. దీంతో బాధిత మహిళ సుప్రీంకోర్టును ఆశ్రయించగా వృద్ధ దంపతుల హక్కులను పునరుద్ధరించింది. కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను క్యాన్సిల్ చేసింది. ఫిబ్రవరి నెలాఖరులోగా వృద్ధ దంపతులకు ఆస్తిని అప్పగించాలంటూ కుమారుడికి ఆదేశాలను కోర్టు జారీ చేసింది .

## జిల్లాలో పర్యటించిన మంత్రి పొంగులేటిశ్రీనివాస్ రెడ్డిపాల్గొన్న ఎంపీ ఆర్ఆర్ఆర్ ఎమ్మెల్యే



**–కూనంనేని గారు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 4 (మన వార్తా ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఘనస్వాగతం పలికారు. సుజాతనగర్ లో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభం, పాల్వంచలో చేపట్టిన లింక్ రోడ్స్ శంకుస్థాపన, శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాల లో రైఫిల్ షూటింగ్, చాతకొండ బేటాలియన్ బిటి రోడ్డు, శ్రీ శక్తి మహిళా క్యాంటిన్, రైల్వే స్టేషన్ రోడ్డు వెడల్పు తదితర అభివృద్ధి కార్యక్రమాల్లో నాగా సీతారాములు పాటుగా రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్,సిపిఐ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకొన్న కరీంనగర్ టౌన్ ఏ సి పి వెంకటస్వామి




**వేములవాడ, జనవరి 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న కరీంనగర్ టౌన్ ఏ సి పి వెంకటస్వామి అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడె ముక్కులు చెల్లించుకున్న వీరిని .నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వాదం చేశారు. వీరి వెంట ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

# వేల గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన



**–ఫిబ్రవరి 7 చలో హైదరాబాద్ ఎంఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యామ్ మాదిగ..**

**వాజేడు జనవరి 4 మనవార్త**

ఫిబ్రవరి 7 తేది న వేల గొంతులు లక్ష డప్పులతో హైదరాబాద్ వేదిక జరగబోయే కార్యక్రమం విజయవంతం చేయడానికి శనివారం వాజేడు మండల కేంద్రంలో వాజేడు మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అధ్యక్షులు చెన్నం స్వామి మాదిగ,పేట సమ్మలు మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యామ్ మాదిగ హాజరైనారు. వారు మాట్లాడుతూ వాజేడు మండలం నుంచి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు, అభిమానులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో డప్పు చప్పుల్ల కళాకారుల బృందంతో హైదరాబాద్ రావాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఎస్పి ములుగు జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ, వాజేడు వెంకటాపురం మండలాల ఇన్చార్జ్ వావిలాల స్వామి మాదిగ,వావిలాల సాంబశివరావు మాదిగ, వాజేడు మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తిప్పనపల్లి రాజు మాదిగ,ఉపాధ్యక్షులు లేగల రవి మాదిగ,ప్రధాన కార్యదర్శి చిట్యాల రాకేష్ మాదిగ, కోశాధికారి కీసరి రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బల్నూటి శ్యామ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వంకాయలపాటి వెంకట్ తల్లి దశదినకర్మలలో నివాళులు అర్పించిన టి జే యం యు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 4 (మన వార్తా ప్రతినిధి )**

సుజాతనగర్ గ్రామ వాస్తవ్యులు వంకాయలపాటి వెంకట్ తల్లి పదవరోజు దశదినకర్మలలో తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ నాయకులు కొప్పుల రమేష్ జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి మహేష్ బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీను తదితర విలేకరులు పాల్గొని అమ్మ చిత్రపటానికి పూల దండలు అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి



**–ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రగతి పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్..**

**ములుగు జనవరి 4 మనవార్త**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఇప్పటివరకు సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన వివరాల గురించి అధికారులతో తెలుసుకున్నారు. వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తక్కువగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదులో వెనుకంజలో ఉన్న మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేకహో శ్రద్ధ తీసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని గ్రామస్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను

పూర్తి చేయాలన్నారు. పీఎం ఆవాస్ యాప్‌లో సర్వేయ ర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. అదే విధంగా రుణాల పంపిణీతో పాటు రికవరీ వంద శాతం చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని,రికవరుల పై ప్రత్యేక శ్రద్ధ కనబరాచాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో సాధించిన లక్ష్యాల ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశం లో ఆర్డీఓ వెంకటేష్,ఎల్డిఎం,ఏపిడి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడి ఓ లు, ఎం పి ఓ లు, ఏ పి ఓ లు, ఏ పి ఎంలు, సి సి లు, ఎస్ బి ఎం, టి ఎ లు, తదితరులు పాల్గొన్నారు.


## మెరుగైన విద్య, నాణ్యమైన పౌష్టికాహారం పంపిణీయే లక్ష్యం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, జనవరి 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కాస్మోటిక్స్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, ప్రతి ఏటా నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న గత ప్రభుత్వాలు విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచలేదని 10 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వంలో కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ లలో బలమైన ఆహారాన్ని అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నెల కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు, రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణం లో కామన్ డైట్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని,మన ఇంట్లో పిల్లలకు ఏ విదంగా ఆహారం అందిస్తున్నామో ప్రజా ప్రభుత్వంలో గురుకులల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్సాహం అందించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తుందన్నారు. ప్రభుత్వం విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు తేవడం జరిగిందని గుణత్మకమైన విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. త్వరలోనే 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వ%శీ%లో గురుకులాల్లోని పిల్లలను తమ ఇంటి పిల్లలుగా భావించి వారికి పౌష్టికారమైన ఆహారం నాణ్యమైన భోజనం అంద చేయడం జరుగుతుందని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.. కామన్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని వెల్లడించారు. గతంలో మూడు నుంచి ఏడవ తరగతి వరకు రూ. 950 డైట్ చార్జీలు ఉండగా, నేడు రూ. 1330గా ,8 నుంచి 10 వ తరగతి వరకు రూ. 1100 ఉండగా నేడు రూ. 1540, ఇంటర్ నుండీ పీజీ వరకు రూ. 1500 ఉండగా నేడు రూ. 2100 ప్రభుత్వం పెంచిందని తెలిపారు. గతంలో ఉన్న కాస్మోటిక్ చార్జీలను మూడు నుంచి ఏడవ తరగతి వరకు కాస్మోటిక్ చార్జీలు 55 ఉండగా నేడు 175గా ,8 నుండీ 10 వ తరగతి వరకు 75 ఉండగా నేడు 275 కు పెంచడం జరిగిందన్నారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సమక్షంలో సిపిఐ పార్టీలో చేరిన బేతంపూడి మాజీ ఎంపీటీసీ సభ్యులు బానోత్ సక్రం నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 4 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సారథ్యంలో సుజాతనగర్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు బేతంపూడి మాజీ ఎంపీటీసీ సభ్యులు బాణోత్ సక్రం నాయక్,పుల్సింగ్,వార్డు మెంబర్లు వంకుడోత్ శాంతి, కున్సోత్ శాంతి, బానోత్ సుభద్ర, ధారావత్ బద్రు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కిషన్,ధరవత్ వీరన్న, కిరణ్,తో పాటు, బేతంపూడి నాణ్యతండ గ్రామాలు చెందిన చెందిన 50 కుటుంబాలు భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ లో చేరడం జరిగింది ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఈ కార్యక్రమంలో వారితో పాటు సుజాతనగర్ మండల పార్టీ నాయకులు సిపిఐ మండల కార్యదర్శి భూక్యా దస్రు కోమారి హనుమంతరావు,జక్కుల రాములు కుమారి కృష్ణ, తాళ్లూరి పాపారావు, తాళ్లూరి ధర్మారావు, మాజీ ఎంపిటిసి సభ్యులు గణేష్, బొడ్డు కేశవరావు కోమటిపల్లి రాజేష్,భూక్యా శ్రీనివాస్,భాగం కృష్ణ, బోడా రమేష్,అజ్మీరా కళ్యాణ్,పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడి సైకిల్ యాత్రకు స్వాగతం పలికిన వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు తలారి రవి



**వేములవాడ జనవరి 04 ( మన వార్త ప్రతినిధి జయరపు శ్రీధర్)**

కరీంనగర్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా ప్రచార కార్యదర్శి కుడిది శ్రీనివాస్ ప్రారంభించిన సైకిల్ యాత్ర శనివారం రోజున వేములవాడ కు చేరుకుంది. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండలానికి చెందిన రవి ఘనంగా స్వాగతం పలికి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనం చేయించడం జరిగింది. పూలమాలలతో శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తలారి రవి మాట్లాడుతూ ఈ యాత్ర తెలంగాణ ఉద్యమకారుల నిదర్శనమని ఈ యాత్రను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎడపెల్లి శేకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందిచాలి



**–జిల్లాను అన్ని అంశాల్లో ముందంజలో నిలపాలి కూచన శిరీష ములుగు జిల్లా సంక్షేమ అధికారిణి...**

**ములుగు జనవరి 4 మనవార్త**

ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో జిల్లాలోని 4 ఐసీడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు,జిల్లా ఐసీడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ లో పనిచేయుచున్న కార్యాలయ సిబ్బంది,%ఐ% వింగ్ జిల్లా కోఆర్డినేటర్,పోషణ్ అభియాన్ సిబ్బందితో ఇచ్చిన ఐసిడిఎస్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలపై సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా గతనెల నిర్వహించిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు వాటి అమలు స్థితిగతులను పరిశీలించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి కే శిరీష మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఐసీడిఎస్ సేవలను మరింత పటిష్టంగా అమలు చేయడంపై రాష్ట్ర మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర స్థాయిలో సమీక్షా సమావేశంను నిర్వహించారని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా లబ్ధిదారులకు ఐసీడిఎస్ ద్వారా సమగ్రమైన సేవలను ఎలా అందించాలని అన్ని జిల్లాల జిల్లా సంక్షేమ అదికారులకు దిశా నిర్దేశం చేశారని తెలిపారు. అందులో భాగంగానే జిల్లాలో ఈ సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. లబ్దిదారులకు సకాలంలో నాణ్యమైన సేవలు అందాలంటే జిల్లాలో ఉన్న సీడీపీఓ లు,వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు,పోషణ్ అభియాన్ సిబ్బంది,కార్యాలయ సిబ్బంది అందరు సమన్వయముతొ పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గర్భిణీలు,బాలింతలు 3 నుండి 6 సంవత్సరాల లోపు వయస్సున్న పిల్లలు అందరూ ప్రతీ రోజు అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యేలా చూడాలని,లబ్దిదారులకు అక్కడే నాణ్యమైన పౌష్టికాహార అందించాలని సూచించారు. 3 నుండి 6 సంవత్సరాల వయస్సున్న పిల్లలకు కార్పోరేట్ కీ దీటుగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో అమ్మ మాట అంగన్వాడీ బాట అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, దాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణను కూడా అందించడం జరిగిందని గుర్తుచేశారు. క్షేత్రస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికార యంత్రాంగం అందరూ అంకితభావంతో,సమన్వయముతో పనిచేసి మన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కు మార్గదర్శకత్వం లో మన మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క ఆలోచనలకు అనుగుణంగా మన ములుగు జిల్లాను అన్ని అంశాల్లో ముందజలో ఉంచేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు,ఎస్ ఎస్ తాడ్వాయి, ఏటూరునాగారం, వెంకటాపురం ప్రాజెక్టుల పరిధిలోని అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా,ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ లో పనిచేయుచున్న కార్యాలయ సిబ్బంది,ఐటీ వింగ్ జిల్లా కోఆర్డినేటర్, పోషణ్ అభియాన్ సిబ్బందితో తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప ఆలయంలో విద్యార్థుల సందడి



**ములుగు జనవరి 4 మనవార్త**

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన, యునేస్కో గుర్తింపు పొందిన వెంకటాపూర్ మండలంలోని రామప్ప ఆలయానికి శనివారం భక్తుల సందడి నెలకొంది. నేడు వారాంతం కావడంతో భక్తులతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సైతం భారీగా తరలివచ్చారు. హన్మకొండ జిల్లా హసన్పర్తిలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 250 మంది విద్యార్థులు ఈరోజు ఆలయానికి వచ్చి, శ్రీ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో సందడి చేశారు. రామప్ప ఆలయాన్ని సందర్శించి, స్వామికి పూజలు చేశారు.

## విశిష్ట సేవలకు గుర్తింపుగా మల్లు గారి నర్సా గౌడ్ కు వెలుగు వెలుగు నంది పురస్కారం



**గంభీరావుపేట జనవరి 4 మనవార్త ( ప్రతినిధి )**
వెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో, స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల, పురస్కరించుకొని నర్సా గౌడ్ కు 46 సంవత్సరాల నుండి, సుధీర్ గా సేవలకు గుర్తింపుగా నంది అవార్డు ప్రకటించింది. విద్యార్థి దశ నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు, 57 సార్లు రక్తదానాలు, మా అనాధ ఆశ్రమంలో చనిపోయిన వారికి దాన సంస్కారాలు, ఎంతోమంది విద్యార్థులను విద్యా బోధన అందిస్తున్నటువంటి, 19 సంవత్సరాల నుండి మా అనాధాశ్రమం నడుపుతున్నటువంటి, సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా నంది అవార్డు, ప్రకటించారు. ఈనెల 11వ తారీకు హైదరాబాదులో అందుకోనున్నారు. నంది పురస్కారం అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అవార్డు రావడం పట్ల పలు సేవా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**గంభీరావుపేట జనవరి 4 మన వార్త( ప్రతినిధి )**

**–రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలి..**



బిజెపి మండల మోచ అధ్యక్షుడు రమేష్ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గంభరో పేట మండల మోక్ష అధ్యక్షుడు కోడె రమేష్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగి నా ఇంద్రమ్మ ఇండ్ల సర్వేలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా చేయాలన్నారు. నియోజకవర్గానికి పదివేల ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల కు నేటికీ బిల్లులు రాలేదని, ప్రభుత్వం వెంటనే వాటికి కూడా బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని ప్రజలు ఎక్కువగా ఉన్నారని ప్రభుత్వం తక్షణమే భూమి కొనుగోలు చేసి ఇంటి స్థలం లేని పేదలకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని కోరారు.

## ఎంపీడీవో ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్ల పై పర్యవేక్షణ...



**గంభీరావుపేట జనవరి 4 మన వార్త (ప్రతినిధి )**
గంభీరావుపేట మండలం కేంద్రంలోని, ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా, ఎంపీడీవో ప్రత్యేకంగా సర్వే ఏ విధంగా చేశారు. ఇంద్రమ్మ ఇళ్లల్లో సర్వేలో భాగంగా వందకు ఐదు మందిని ప్రభుత్వ ఆదేశాల మేరకు తనిఖీ చేసేయమని ఎంపిడిఓ అన్నారు. ఇందులో భాగంగా శనివారం రోజు తనికి నిర్వహించామని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో తోపాటు ఈవో లక్ష్మణ్, బిల్ కలెక్టర్ మధు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## తెలంగాణ తెలుగుదేశం పార్టీలో చేరికలు..



**గంభీరావుపేట జనవరి 4 మన వార్త( ప్రతినిధి )**
గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజు చేపూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా ఇన్చార్జి ఆవు నూరి పంచ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి ఆవునూరి దయాకర్ రావు, మండల అధ్యక్షుడు చేపూరు ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో , సీనియర్ నాయకులు జెల్లె బుదాయ,మోతే నారాయణ, ఖాన్ శ్రీ గద గణేష్ పలువురు సమావేశమయ్యారు. ప్రభాకర్ మాట్లాడుతూ త్వరలోనే మీటింగ్ నిర్వహిస్తామని, ఇంకా కొందరు కార్యకర్తలు చేరికలు ఉంటాయని చెప్పారు.

## టీఎస్ యుటిఎఫ్ 2025 నూతన డైరీ మరియు క్యాలండర్ ఆవిష్కరణ



**మహమ్మదాబాద్ జనవరి 4 (మన వార్త ప్రతినిధి )**
మహమ్మదాబాద్ మండలంటీఎస్ యుటిఎఫ్ మహమ్మదాబాద్ మండల శాఖా ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ బాయ్స్ మహమ్మదాబాద్ ప్రాంగణములో ఎం రాజు నాయక్ , ఎంఈఓ మరియు సురేందర్ రెడ్డి ఎం ఎన్ ఓ చేతులమీదుగా 2025 సంవత్సర నూతన క్యాలండర్ మరియు డైరీ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో, వెంకటేశ్వర్ , జి హెచ్ ఎం. టీఎస్ యుటిఎఫ్ ప్రెసిడెంట్ ఎస్.వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి బి.కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ సాయన్న, గౌరమ్మ, కార్యదర్శులు కె. దస్తయ్య, జి.లాలయ్య, తిరుపతమ్మ, మహాలక్ష్మి, వరలక్ష్మి, మంజుల, పల్లవి, ప్రవీణ్ కుమార్ మొదలైన వారు పాల్గొన్నారు.

## నూతన మండలంగా ఏర్పాటు చేయాలంటూ ప్రతిపాదనలు



**జనవరి 4 మన వార్త ప్రతినిధి**
మల్లు రవికి వినతిపత్రం అందజేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు. వెల్జాల్ గ్రామాన్ని ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాలంటూ ప్రతిపాదనలు పంపారు. ఇందులో భాగంగా వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని వారి స్వ గృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం చేశారు. తదనంతరం వెల్జాల్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయలని,అలాగే గ్రామంలో ప్రభుత్వ హాస్పిటల్ మంజూరు చేయించాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగిందని నాయకులు మీడియాకు తెలిపారు. మల్లు రవిని కలసిన వారిలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాసమూర్తి,మాజీ ఉపసర్పంచ్ బి నర్సింలు,ఎం.ఏ. అజీజ్, ఏ.వెంకట్ రెడ్డి మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్ చేపల కేంద్రంపైఎమ్మార్వో చల్లా ప్రసాద్ కూల్చారా లేదా అన్న విషయాన్ని తెలుసుకోవలసిన అవసరమేంటి



**హసన్ పర్తి జనవరి04(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్టి 65వ డివిజన్ ఎల్లాపూర్ లోగల ప్రభుత్వ స్థలాన్ని కాపాడవలసిన ఎమ్మార్వో చల్ల ప్రసాద్ 246. సర్వే నంబర్ లోని చేపల ఉత్పత్తి కేంద్రానికి సంబంధించిన గోదాం కూల్చారా లేదా అతని సిబ్బంది అయినా అన్వేష్ తో సమాచారం 8/4/24 సమయం సాయంత్రం సుమారు4 గంటలకు తెలుసుకొ వలసిన అవసరం మండల ఎమ్మార్వో చల్లా ప్రసాద్ కు ఆ అవసరమేంటి .?ఆ రాత్రి సుమారు8 గంటలనుండి 10:10 నిమిషాల ప్రాంతంలో కూల్చివేశారు అతనికి తెలియనట్టుగా10/4/24నాడు ఎమ్మార్ై ఫజిల్ ఇతని అసిస్టెంట్ ను రోజులకు పంపి ఎంక్వయిరీ పేరుతో ఫోటో దిగి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునికి రేణుకుంట్ల దుర్గా ప్రసాద్ మాదిగ కు తెలియజేశారు ఈ కూల్చివేతలు ఎమ్మార్వో చల్ల ప్రసాద్ కీలక పాత్ర ఉన్నదని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఎమ్మార్వో కు తెలియకుండా ఈ కూల్చివేతలో పాత్ర ఉందని నమ్ముతున్నారు ఈ సమస్యకు సంబంధించి పై అధికారులు అనగా ఆర్డీవో కలెక్టర్ రెవెన్యూ శాఖ మంత్రి ఇంత అవినీతిపై పోలీస్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఈ అవినీతిపై ఎవరు విచారించారు కోట్ల రూపాయల విలువ గల ఈ భూమిని ప్రభుత్వ కార్యాలయాల కోసం ఇందిరమ్మ ఇండ్ల కోసం చేయాలన్న ప్రయత్నంలో కబ్జాదారులు ఎన్నోసార్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆపుతూ వస్తున్నారు అదే సమయంలో ఎమ్మార్వో ఈ కబ్జాదారులకు దీనికి సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకురావాలని చెప్పడం జరిగింది ఇలాంటి పేపర్లు లేక చూపించడం లేదు ఇట్టి స్థలంపై ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేయాలి అదే సమయంలో కబ్జాదారులతోపాటు ఎమ్మార్వో పై ఎంక్వైరీ ఎందుకు చేయలేకపోతున్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలిసేలా ఇంటిలిజెంట్స్ ద్వారా ఇట్టి విషయాన్ని తెలియజేయాలని గ్రామ ప్రజలు సంఘాలు ముక్తకంఠంతో విన్నవిస్తున్నాయి.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో ఎం సి సమావేశంలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ



**ఉమ్మడి గండీడ్ మండలం జనవరి 4 (మన వార్త ప్రతినిధి )**
ఉమ్మడి గండీడి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం లో ఎం సి సమావేశం లో పి ఎ సి ఎస్ ఛైర్మెన్ .లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో మరియు పాలక వర్గం సభ్యులు పాల్గొని తీర్మానం చేయడం ఏమనగా కొత్తగా ఏర్పడిన మహమ్మదాబాద్ మండలానికి సపరేట్ గా కొత్తగా పి ఏ సి ఎస్ సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి పాలక వర్గం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. పి ఎ సి ఎస్.ఛైర్మెన్. జి.లక్ష్మీనారాయణ, మాజీ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, డి సి ఓ శంకరాచారి , డి సి ఏ ఓ టైటస్ పాల్ మానిటరింగ్ ఆఫీసర్ వీరభద్రయ్య, కె.మమత ,డైరెక్టర్లు జంగళ్ళ వెంకటయ్య, దశరథ్ గౌడ్, అశోక్ గౌడ్, రాంరెడ్డి, చంద్రయ్య, బాలస్వామి, నర్సమ్మ, దాంల నాయక్, పి ఏ సి ఎస్ ఉద్యోగులు ఇతరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్

**–రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి...**






**హనుమకొండ జిల్లా జనవరి 04(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రొడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని ,నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. ఈ నెలలోని ప్రతిరోజు రహదారి భద్రతపై పిల్లల కు అవగాహన కల్పిస్తామని తెలిపారు. అలాగే పాఠశాల విద్యా కార్యక్రమంలో భాగంగా 9,10 తరగతిలో సిలబస్లలో చేర్చితే మంచి ప్రభావం ఉంటుందని అన్నారు. ఈ రహదారి భద్రత మాసోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ అప్పయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఆర్ఎం ఆర్టిసి భాను ప్రసాద్, ఈఈ ఆర్ అండ్ బి సురేష్, ఈ ఈ నేషనల్ హైవే మనోహర్, ఆర్టిఓ వేణుగోపాల్, కాజీపేట, పరకాల ఏసీపి లు తిరుమల్, సతీష్, ఇతర ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ



**జనవరి 4 మన వార్తా ప్రతినిధి**
అచ్చంపేట పట్టణంలో పలు కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. ప్రజా ప్రభుత్వ హయాంలో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆయా ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కౌన్సిలర్ గౌరీ శంకర్, ఆకుల వెంకటేష్, బాబా, శివ సుంకరి బాలరాజ్ సోమ్లా నాయక్ రమేష్ యాదవ్ , రాఘువులు, కో ఆప్షన్ షమీం , మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ గారు సీనియర్ నాయకులు మేరే శ్రీనివాసుల, తన సీనియర్ నాయకులు మున్సిపాలిటీ అధికారులు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**–సబ్ఇన్స్పెక్టర్ గంద్ర సంతోష్...**



**మహబూబాబాద్ జిల్లా,జనవరి04(మనవార్త)**
వాహనదారులు సేఫ్టీకి ప్రాధాన్యత ఇవ్వాలని తమపైన ఆధారపడిన కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ఆలోచించాలని మరిపెడ అదనపు ఎస్సై గంద్ర సంతోష్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిధిలోని వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. రోజురోజుకు వాహనాల సంఖ్య విపరీతంగా పెరగడంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో రోడ్డు భద్రతపై ప్రతి ఒక్క వాహనదారుడు శ్రద్ధ వహించాలని,ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ సేఫ్టీకి ప్రాధాన్యత ఇస్తూ వాహనాలు నడపాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ఇన్సూరెన్స్ ప్రీమియం సమయం ప్రకారం చెల్లించాలని,నిబంధనలు పాటించని వారిపైన ప్రస్తుత చట్టం ప్రకారం అధిక జరిమానా పడే అవకాశం ఉన్నందున జాగ్రత్త వహించాలని వాహనదారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ కాటయ్య,కానిస్టేబుల్ స్వామి,ఇతర సిబ్బంది సందీప్,వాహనదారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధులు జర్నలిస్టులు ఒడితల ప్రణవ్



**–టీజేయు ప్రెస్ క్లబ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ...**

**కమలాపూర్ జనవరి 04(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**

హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితెల ప్రణవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉంటూ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే వాళ్ళు జర్నలిస్టులని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రిపోర్టర్ లకి అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని వారి సమస్యలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి నావంతు సహాయం చేస్తానని ఈ సందర్బంగా ఆయన అన్నారు అలాగే తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ పాత్రికేయ మరియు ఎలక్ట్రికల్ విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం మీకు అన్ని విధాలుగా అండగా ఉ ఒటుందని ఓడితెల ప్రణవ్ అన్నారు ఈ కార్యక్రమంలో కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు డా,గుండాపు చరణ్ పటేల్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డా మౌటం కుమారస్వామీ, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్, ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్, జిల్లా కార్యదర్శి వెంగళ విజయ్, మండల ప్రధాన కార్యదర్శి పెండెం రాజేంద్రప్రసాద్ , సహాయ కార్యదర్శి ఎండి సందాని, సంయుక్త కార్యదర్శి పుల్ల సందీప్, కార్యవర్గ సభ్యులు పెరుక కళ్యాణ్ డాకూరి రాజశేఖర్, కొలుగూరి లక్ష్మణ్, కిన్నెర వేణు , తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయండి..



**–సానుకూల స్పందన...**

**జమ్మికుంట, జనవరి 04( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మున్సిపల్ వార్డుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ వెంకట్ ను కోరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ ను హైదరాబాద్ నారాయణగూడ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అలాగే జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డు లలో వివిధ అభివృద్ధి పనులకు కోసం ఎమ్మెల్సీ నిధులను మంజూరు చేయాలని కోరారు.ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ సానుకూలంగా స్పందించి అబివృద్ధి పనులకు వారి ఎమ్మెల్సీ నిధుల నుండి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ వెంకట్ ను కలిసిన వారిలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి సలీం, జిల్లా ఓబీసీ సెల్ మాజీ కార్యదర్శి ఎగ్గని శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర ఉన్నారు.

# పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీరామ రక్ష..



**హుజురాబాద్,జనవరి04( మన వార్త ప్రతినిధి):**

నిరుపేదలపాలిట కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీరామరక్షగా నిలుస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం హుజురాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు సుమారు 10లక్షల విలువ చేసే ఎల్ఓసీలను,సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు.ప్రమాద సమయాల్లో బాసటగా నిలుస్తూ ఆర్థిక స్థోమత సరిగా లేని కుటుంబాలను ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ద్విచక్రవాహనం కారు ఢీ.. ఒకరికి గాయాలు...



**శంకరపట్నం,జనవరి04(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కారు,బైకు ఎదురుగా ఢీకొన్న సంఘటనలో ఒకరికి గాయాలు అయ్యాయి.వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన తాళ్ల దేవేందర్(26)కేశవపట్నం వెళ్లి తాడికల్ వస్తుండగా తాడికల్ పాత సినిమా టాకీస్ ఎదురుగా కరీంనగర్ నుండి హుజురాబాద్ వెళ్తున్న కారు బలంగా ఢీకొనడంతో దేవేందర్ తలకు మరియు కుడి చేయికి దెబ్బలు తగిలి నడిరోడ్డుపై అపస్మారక స్థితిలో పడి ఉండంగా స్థానికులు 108కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి,పైలెట్ మతి గోపికృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది.

# గుండ్ల గుంటపల్లి లో బేడ నూతన బుడగ జంగాల కమిటీ



**జనవరి 4 మన వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి నియోజకవర్గం గుండ్ల గుంటపల్లి లో ఈరోజు కల్వకుర్తి బేడ బుడగ జంగం అధ్యక్షులు కళ్యాణం వెంకటయ్య మాజీ అధ్యక్షులు చిత్తారి శ్రీనివాసులు చిత్తారి శివరాములు మాజీ ఉ పాధ్యక్షులు కొండపల్లి వెంకటయ్య ముఖ్య సలహాదారులు మాజీ ఉపాధ్యక్షులు శివకృష్ణ చిత్తారి గుండగుంటపల్లి బేడ బుడగజంగాలు కమిటీ వేయడం జరిగింది.అధ్యక్షులు గా కప్పేరి ధర్మరాజు ఉపాధ్యక్షులు కప్పరి దామోదర్ కోశాధికారి కాప్పేరి అశోక్ ప్రధాన కార్యదర్శి కొండపల్లి కొండల్ కప్పేరి రమేష్ ప్రచార కార్యదర్శి కొండపల్లి సాయిలు కొండపల్లి కోటేశ్వర్ ముఖ్య సలహాదారులు దశరథం. కాప్పేరి రాజు. కొండపల్లి లక్ష్మయ్య.సిరిగిరి రాములు. కప్పేరి భీమలింగం. కార్యవర్గ సభ్యులు గాకప్పరిఎల్లయ్య. పర్వతం సోమలింగం.ఆనంద్.రామలింగం.సంజీవ్.ఆంజనేయులు(చిన్న).కృష్ణ..సందీప్.జై రాములు. శ్రీశైలం. బంగారి. భాష.కమిటీ వేయడం జరిగింది.

# బీసీల రిజర్వేషన్ తగ్గించినందుకు మీ బాపు కేసీఆర్ మీద పోరాటం చెయ్ కవిత



**–ఫామ్ హౌస్ ముందు దీక్ష చేపట్టు..**

**–కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు..**

**కరీంనగర్ జనవరి 04 (మన వార్త ప్రతినిధి)**

నాడు అధికారంలో ఉండగా ఎవరికి చెప్పా పెట్టకుండా స్థానిక సంస్థల్లో 33 శాతం ఉ న్న బీసీ రిజర్వేషన్ ను 23 శాతానికి తగ్గించి బీసీలను మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎమ్మెల్సీ కవిత పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావ్ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీసీలకు అన్యాయం చేసినందుకు కెసిఆర్ ఫామ్ హౌస్ ముందు కవిత దీక్ష చేయాలని సూచించారు. 10 ఏండ్ల కాలంలో బీసీలకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో సరైన న్యాయం చేయలేదని, అన్ని ఎన్నికల్లోనూ వారిని మోసం చేశారని మండిపడ్డారు. బీసీలకు సరిగా టికెట్లు కేటాయించేందుకు నాడు కవిత ఎందుకు కృషి చేయలేకపోయిందని ప్రశ్నించారు. బీసీలను అన్ని రంగాల్లో అనగదొక్కింది బీఆర్ఎస్ పార్టీయేనని, కాంగ్రెస్ ప్రభుత్వం పై విషయం చిమ్మడం సరైంది కాదని హితవు పలికారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలో 119 స్థానాలు ఉండగా, బీఆర్ఎస్ నుంచి కేవలం 28 స్థానాల్లో బీసీ అభ్యర్థులకు ఎమ్మెల్యే టికెట్లు అందించారని పేర్కొన్నారు. సరిగా వారికి టిక్కెట్లు కేటాయించగా తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. 28 మంది అభ్యర్థులకు టికెట్లు ఇస్తే 14 మంది అభ్యర్థులు గెలిచారని తెలిపారు. అదేవిధంగా 2018 ఎన్నికల్లో 24 మంది బీసీ అభ్యర్థులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయిస్తే 19 మంది గెలిచారని పేర్కొన్నారు. 2023 లో 22 మంది బీసీ ఎమ్మెల్యే అభ్యర్థులకు బీఆర్ఎస్ నుంచి టికెట్లు కేటాయిస్తే తొమ్మిది మంది విజయం సాధించారని పేర్కొన్నారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో కేవలం రెండు స్థానాలు బీసీలకు కేటాయించారని, రెండు స్థానాల్లో అభ్యర్థులు విజయం సాధించారని పేర్కొన్నారు. 2019లో కేవలం ముగ్గురు బీసీ అభ్యర్థులకు టికెట్లు కేటాయిస్తే ఒక స్థానంలో విజయం సాధించారని చెప్పారు. గత సంవత్సరం 2024లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోతారను ముందే తెలుసుకొని ఆరుగురు అభ్యర్థులకు ఎంపీ టికెట్లు ఇచ్చారని పేర్కొన్నారు. ఆరు స్థానాల్లో అభ్యర్థులంతా ఓడిపోయారని, బీసీ అభ్యర్థులను మోసం చేసిన చరిత్ర కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుదని ఆరోపించారు. బిజెపితో పార్లమెంట్ ఎన్నికల్లో కుమ్మక్కై బీసీ అభ్యర్థులకు వెన్నుపోటు పొడిచారని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోను బీసీలకు సరిగా టికెట్లు కేటాయించలేదని ఆరోపించారు.బీసీల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోని సాధ్యమవుతుందని, స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు అందాల్సిన రిజర్వేషన్లు కల్పించేందుకే కులగణన సర్వే చేపట్టిందని గుర్తు చేశారు. ఆ కుల గణన సర్వేలో కూడా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పాల్గొనకపోవడం దారుణమని మండిపడ్డారు. దీన్నిబట్టి చూస్తే బీసీ రిజర్వేషన్లకు వారు వ్యతిరేకమని అర్థమవుతున్నదని పేర్కొన్నారు. పైకి మాత్రం బీసీలపై కపట ప్రేమ ఒలకబోస్తున్నారని రాజేందర్ రావు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను 50% కంటే ఎక్కువగా పెంచి తీరుతామని స్పష్టం చేశారని, అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సమగ్ర కులగనన సర్వే చేపట్టిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని వేషాలు వేసినా ప్రజలు ప్రస్తుతం నమ్మే స్థితిలో లేరని రాజేందర్ రావు తెలిపారు.

# జాతీయ మానవ హక్కుల మండలి ఎన్జీఓ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాటిపల్లి రాజు



**జమ్మికుంట, జనవరి 04( మన వార్త ప్రతినిధి):**

జాతీయ మానవ హక్కుల మండలి ఎన్జీఓ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా జమ్మికుంట పట్టణానికి చెందిన కాటిపల్లి రాజును నియమిస్తూ ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) జాతీయ అధ్యక్షులు అయిలినేని శ్రీనివాసరావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాటిపల్లి రాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మానవహక్కుల మండలి ఎన్జీఓ జాతీయ అధ్యక్షులు అయిలినేని శ్రీనివాస్ రావు, రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం, నార్త్ జోన్ అధ్యక్షులు కొరిపెల్లి ప్రశాంత్ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మానవ హక్కుల పట్ల చైతన్యం, హక్కుల రక్షణ, సమాచార హక్కు చట్టం సద్వినియోగం చేస్తామని, హక్కుల ఉద్యమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం అయ్యేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తానని రాజు పేర్కొన్నారు.

# హైదరాబాదులో వివిధ డయాగ్నోస్టిక్ సెంటర్లలో పీవైఎల్, పీఓడబ్ల్యు సర్వే



**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ భాస్కర్ చారి, జనవరి 5, మనవార్త.**

హైదరాబాదులోని వివిధ ప్రైవేట్ డయాగ్నిస్టిక్ సెంటర్లు, క్లినిక్ లు,హాస్పిటల్స్ లో ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పీవైఎల్)ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) ప్రతినిధులు సర్వేలు నిర్వహించారు. పేషంట్ల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో చేయాల్సిన106 రకాల టెస్టులు చేయకపోవడంతో ప్రజలు ప్రైవేట్ డయాగ్నిస్టిక్ సెంటర్లకు వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అలాగే ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లు కుప్పలు తెప్పలుగా పెరిగాయని, అన్ని డయాగ్నో స్టిక్స్ సెంటర్లలో అన్ని టెస్టులు అధిక ధరలకే చేస్తున్నారని అన్నారు. వీటిపై ప్రభుత్వ నియంత్రణ లేదని స్పష్టంగా తెలిసిందన్నారు. అలాగే కొన్ని డయాగ్నిక్ సెంటర్స్ కొన్ని హాస్పిటల్స్, క్లినిక్ సెంటర్లు మిలాకత్తై కమిషన్ దందా చేస్తున్నారని వారు అన్నారు. విజయ డయాగ్నోస్టిక్, ఎస్.ఎల్ డయాగ్నొస్టిక్, సుమన్, తపాడియా,మరి కొన్ని చిన్న డయాగ్నో స్టిక్ సెంటర్లు సర్వే చేశారు. అన్ని డయాగ్నొస్టిక్ సెంటర్లలో అధిక ధరలు ఉన్నాయన్నారు. సౌమ్య హాస్పిటల్లో టెస్టుల పేరుతో దోపిడీకి అడ్డూ అదుపు లేదన్నారు. ఎస్.ఎల్ డయాగ్నోస్టిక్ కి కనీసం పార్కింగ్ సౌకర్యం కూడా లేదన్నారు. పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న డయాగ్నో స్టిక్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ ఉ ండాలని, ఇష్టారాజ్యంగా టెస్టుల పేరుతో డబ్బులు వసూలు చేసే వాటిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు డి. స్వరూప పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఎస్ ప్రదీప్, పీఓడబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీబాయి, వరలక్ష్మి, పీవైఎల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. రవికుమార్, బి.ఎస్ కృష్ణ పాల్గొన్నారు.

# టీజేయు ప్రెస్ క్లబ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**–ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వారే జర్నలిస్టులు...**

**–ఓడితెల ప్రణవ్...**

**కమలాపూర్ ,జనవరి 4(మన వార్త ప్రతినిధి పెర్క కళ్యాణ్ )**

హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితెల ప్రణవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉంటూ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే వాళ్ళు జర్నలిస్ట్ లని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్ట్ లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని రిపోర్టర్స్ కి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.అలాగే తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ పాత్రికేయ, ఎలక్ట్రికల్ విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం మీకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఓడితెల ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు డా,గుండపు చరణ పటేల్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డా, మౌటం కుమారస్వామీ, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్, ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్, జిల్లా కార్యదర్శి వెంగళ విజయ్, మండల ప్రధాన కార్యదర్శి పెండెం రాజేంద్రప్రసాద్ , సహాయ కార్యదర్శి ఎండి సందాని, సంయుక్త కార్యదర్శి పుల్ల సందీప్, కార్యవర్గ సభ్యులు డాకూరి రాజశేఖర్, కొలుగూరి లక్ష్మణ్, కిన్నెర వేణు , తదితరులు పాల్గొన్నారు.